సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,13 జనవరి 2025 | 8 పేజీలు

## 16న జిల్లా అభివృద్ధిపై
# ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల సమీక్ష



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశం ఈనెల 16వ తేదీ గురువారం నిర్వహించనున్నారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఈ నెల 16వ తేదీ ఉదయం 11గంటల నుంచి జిల్లా ఇన్చార్జిమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ, జిల్లా అధికారులు పాల్గొంటారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు,అమలవుతున్న సంక్షేమ పథకాలు, భూసేకరణ, ఆర్అండ్ఆర్, దీపం,ధాన్యం కొనుగోలు, ఇండస్ట్రి యల్ పార్కులకు భూమి లభ్యత, శాంతి, భద్రతలు, పరిపాలనాపరమైన అంశాలపై సమీక్షిస్తారు.

# స్వచ్ఛ ఏలూరే అందరి లక్ష్యం కావాలి

**- పెయింటింగ్ కార్యక్రమంలో ఉత్సాహంగా కలెక్టర్ , ఎమ్మెల్యే , ఎస్పీ, జేసి**





**ఏలూరు,మేజర్న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీపిలుపుమేరకు స్వచ్ఛభారత్ భారత్‌లో భాగంగా మన ఏలూరు మన పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏలూరు పట్టణ సుందరీకరణలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధ కృష్ణయ్య (చంటి) ,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,కోప్షన్ సభ్యులు ఎస్‌యంఆర్ పెదబాబు లతో పాటు పలువురు వాలంటరీలు సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది కలిసి ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి ఉన్న డివైడర్ను నుండి జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు వద్ద వరకు ఉన్నటువంటి డివైడర్లను సుందరీకరణలో భాగంగా పెయింటింగ్ కార్యక్రమం లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శాసనసభ్యులు రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూమన ఏలూరు మనపరిశుభ్రతకు సంబంధించి కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాల న్నారు. ఇష్టానుసారం వాల్ పోస్టర్లు వ్రాతలతో ఎక్కడబడితే అక్కడ చేసే కార్యక్రమాలను నిలుపుదల చేయాలని లేని పక్షంలో మొదటి విడతగా జరిమానా విధించడం జరుగుతుందని రెండోసారి అటువంటి చర్యలు కనబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి మాట్లాడుతూ

- తరువాయి 2లో..



## ఎస్సీల అభివృద్ధి - సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం

**- రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభించిన మంత్రి**

**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఎస్సీల సంక్షేమం,అభివృద్ధియే ధ్యేయంగా నేటి చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామా నాయుడు తెలిపారు. పాలకొల్లు రూరల్ డాంపేటలో ఆదివారం కనుమూరి రఘు రామకృష్ణం రాజు ఎంపి నిధులు రూ 10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్ లతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టరు

- తరువాయి 2లో..

## సంక్రాంతి అందరిలో కొత్త వెలుగులు నింపాలి



**నూజివీడు,మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్తవెలుగులు, ఆనందం నింపాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయ మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు జిల్లా ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈసంక్రాంతి ప్రజలందరిజీవితాల్లో కొత్తవెలుగులు, ఆనందం నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప.గో.జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**భీమవరం,మేజర్న్యూస్:** మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి బింబించే పండుగ సంక్రాంతి అని, ఇది పల్లెల పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పండుగగా సంక్రాంతి నిలుస్తుంద న్నారు. తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ సంక్రాంతి అని, భోగి మంటలు, రంగ వల్లులు,

- తరువాయి 2లో..

## జిల్లా ప్రజలకు, పోలీసులకు సంక్రాంతి శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్న్యూస్:** భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కెప్రతాప్ శివ కిషోర్ పోలీస్ అధికారు లకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు, మీడియా మిత్రులకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భాన్ని పురస్కరించుకొనిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈపండుగ సంతోషం,

- తరువాయి 2లో..

## పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి

- మిగతా 3 లో..

# సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి

**- కొత్తగూడెంలో సతీ సమేతంగా పాల్గొని భోగి మంటను ప్రారంభించిన మంత్రి**







**చాట్రాయి,మేజర్న్యూస్ :** తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం చాట్రాయి మండలం కొత్తగూడెంలో గ్రామంలో సంక్రాంతి సంబరాలు రంగ రంగ వైభవంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి,కమలాలక్ష్మీ దంపతులకు తొలుత వేదమంత్రాలతో బాజా భజింత్రాలతో ,ఎడ్ల బండిపై ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు భోగి మంటలు వెలిగించి ఎంతో ఉత్సాహంతో సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. గంగిరెడ్డి విన్యాసాలు,ముగ్గుల పోటీలు తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రిపార్థసారథి మాట్లాడుతూ సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అన్నారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి పేర్కొన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజక వర్గ ప్రజలు,జిల్లా ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని

- తరువాయి 2లో..

# ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, మెగా అభిమానులకు, కూటమి పార్టీల నాయకులకు ముందుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సంక్రాంతి వేడుకను ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాల ని కోరారు. ఈ సమయంలో యువతి, యువకులు సాంప్రదాయ పద్ధతుల్ని అనుసరిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా, చెడు వ్యసనాలకు దూరంగా, జూదాలకు ఇతర రంగాలకు పోకుండా క్రీడావైపుగా ప్రయాణించి ఈ సంక్రాంతిని మంచి ఉత్సాహంతో కుటుంబ సభ్యులు అందరితో జరుపుకోవాలని తెలియజేస్తున్నామని అన్నారు.. అందరూ కూడా మంచి ఆనందంగా, సంతోషంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆదేవ దేవుని ప్రార్థిస్తూ కార్మికులకు, కర్షకులకు, వ్యాపార వాణిజ్య రంగాల వారికి, విద్యార్థిని విద్యార్థులకు, హమాలీకార్మికులకు,మిత్రులకు, శ్రేయోభిలాషు లకు ప్రతి ఒక్కరికీ ముందుగా భోగి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం



**కుకునూరు,మేజర్‌న్యూస్ :** కుక్కునూరు మండల కేంద్రంలో రాయి రవి మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త ల సమావేశం జరిగింది ఈసమావేశానికి ఎంఆర్పిఎస్ అండ్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కమిటీ నిర్మాణం జెండా దిమ్మ నిర్మాణం ప్రతి గ్రామంలో వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఫిబ్రవరి 7వ తరికున హైదరాబాద్‌లో లక్షమంది లక్ష డప్పులలతో బారి బహిరంగ సభకు మాదిగలు, మాదిగ ఉపకులాల అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని అన్నారు.మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగస్టు ఒకటో తారీఖున నెరవేరిందని దేశ అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణ చేసు కొని అధికారం రాష్ట్రాలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు తక్షణమే విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగ మాదిగ ఉపలాలకు వర్గీకరణ జరిగితేనే న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో భానుప్రసాద్ మాదిగ,శ్రీను మాదిగ రాంబాబు,వీరబాబు మాదిగ,సురేష్ మాదిగ, చిల్లిముంత.వెంకటేశ్వర్లు మాదిగ,కొండయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి రూ.65 వేలు

**– సంక్రాంతి కానుక ఇచ్చిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మనసున్న మనిషిగా పలువురిచే కొనియాడబడు తుంటారు. అందుకు నిదర్శనంగా మరో సంఘటన జరిగింది. రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ వైపు వెళుతూ గేటు దగ్గర విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్సునుచూసిన మంత్రి సుభాష్...చకచగా కారు దిగి అటు నేరుగా సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న వారి దగ్గరికి వెళ్లారు. ఎలా ఉన్నారు అంటూ వారితో కరచాలనం చేశారు.. అంతా బాగున్నారా అని ప్రేమగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.మా మంత్రి సుభాష్ గారు మాకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అని అంతులేని ఆనందం ఇతరులతో పంచుకునే లోపే మంత్రి సుభాష్ ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున మొత్తం 13 మంది సెక్యూరిటీ గార్డులకు రూ. 65 వేలు సంక్రాంతి కానుకగా అందించారు.మంత్రిసుభాష్ ఆత్మీయపలకరింపుతో పులకరిం చి పోయిన సెక్యూరిటీ గార్డులు సంక్రాంతి కానుక కూడా ఇవ్వడంతో వారి ఆనందాలకు అవధులు లేవు.రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇటీవల ముచ్చుమిల్లి రోడ్డులోని జె.ఎం.బి.వికలాంగుల ఆశ్రమ పాఠశాలలోఉంటున్న65మంది దివ్యాంగుల ను బస్సులో రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌కి నేరుగా దగ్గరుండి తీసుకొచ్చి వారికి నూతన వస్త్రాలు అందించిన విషయం తెలిసిందే. ఇలా ప్రతిరోజు తనకు తోచిన విధంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం అందిస్తూ తన సేవాకార్యక్రమాలు రోజురోజుకీ విస్తరిస్తున్నారు. ఒకనిర్దిష్టమైన ప్రణాళికతో రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు ఏదో ఒక సహాయం చేయాలనే తపనతో చేపట్టే పనులు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు రామచంద్రపురం చరిత్రలో నిలిచిపోతాయి అనడంలో సందేహం లేదంటూ పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## 389 మంది జూదరులను బైండోవర్ చేశాం..

**– 2 కోళ్లు, రూ. 24,180/- నగదు సీజ్ చేశాం,14 మందిని అరెస్టు చేశాం**

**– సాంప్రదాయ క్రీడలే ముద్దు – జూద క్రీడలు వద్దు**

**– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** రానున్న సంక్రాంతి పండుగా దృష్ట్యా... పేకాట, కోడిపందాలు, గుండాట ఆడే వారు, నిర్వాహకులను కలిపి మొత్తం 389ని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, పేకాట, కోడిపందాల సమాచారంతో 2 కేసులు నమోదు చేసి మొత్తం 2 కోళ్లు, నగదు 24180 సీజ్ చేసి మొత్తం 14 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కోడి పందాల జరిగే ప్రదేశాలు గుర్తించి 35 మందికి స్థల యజమా నులకు నోటీసులు అమలు చేయడం జరిగిందని, కోడిపందాలు నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులను గుర్తించి చిత్రాడ, నాగులపల్లి, ఇసుకపల్లి, కొండెవరం గ్రామాలలో బరుల ఏర్పాట్లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.

## ప.గో.జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యంరాసులు, పిండి వంటలు, బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు.వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో పంటలుచేతికివచ్చేకాలం ఇదిఅని, సంపదను, ఆనందాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుక సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోనిప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు, పోలీసులకు సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

శాంతి, సామరస్యానికి చిహ్నం. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,సుభిక్షత నింపాలని ఆకాంక్షిస్తున్నాం.మీరు అందరూ ఈపండుగ వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో సంతోషంగా జరుపుకో వాలని కోరుకొంటు మీకు,మీ కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## ఎస్సీల అభివృద్ధి - సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

చేగొండి భారతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయా డయాగ్నస్టిక్ సెంటరు సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ డాక్టరు బి.ఆర్.అంబేద్కర్,ప్రపంచ మాతృమూర్తి మదర్ థెరిస్సా స్ఫూర్తితో రాజకీయాల్లో అడుగుపెట్టానని అన్నారు. ముఖ్యంగా గత చంద్రబాబు హయాంలో ఎస్సీలకు అమలు జరిగిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఎస్సీల ద్రోహి గత ప్రభుత్వ అధినేత అని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో నూతనంగా ప్రారంభించిన కమ్యూనిటీ హాల్ భవనంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య తనకున్న పరిచయాలతో 10 లక్షల రూపాయలను మంజూరు చేయించి, వారి కొంత సొమ్మును జతచేసి ఈ భవనాన్ని పూర్తి చేయడం జరిగిందని,ఈసందర్భంగా జోగయ్యను మంత్రి రామానాయుడు అభినందించారు. మాజీ ఎంపీ జోగయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 164 సీట్లతో అధికారంలోకి వచ్చిందని, తాను మాత్రం రాష్ట్రంలో ఎవరు గెలిచినా గెలవకపోయినా రామానాయుడు గెలుస్తారని ముందుగానే చెప్పాను అన్నారు. నా ఓటు ఆయనకే వేసాను అన్నారు. జనసేన నాయకుడు కడగట సురేష్ కుమార్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల కబర్థి, బోణం చినబాబు, పాముల రజినీ కుమార్, దొడ్డా ఏడుకొండలు, కొమ్ముల మురళీకృష్ణ, ముత్యాల శ్రీనివాస్, ఎస్సీ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఏలూరే అందరి లక్ష్యం కావాలి

మొదటిపేజి తరువాయి

మన నగరం మన ఆస్తి అనే సామాజిక స్పృహతో ఏలూరు నగర అభివృద్ధి, సుందరీకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఏలూరుగా పేలపూరి నగరాన్ని తీర్చిదిద్దే కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.విచ్చలవిడిగా గోడలపై, రోడ్ల డివైడర్లుపై పోస్టర్లు,ఇతర రాతలతో నగర అందాన్ని చెడగొట్టవద్దని హితవు పలికారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్ మాట్లాడుతూ పరిశుభ్రమైనటు వంటి నగరంగా ఏలూరును తీర్చిదిద్దేందుకు ఇటువంటి సుందరీ కారణమైనటువంటి కార్యక్రమంలోపాలు పంచుకో వడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ,చెత్త శుద్ధి పనుల్లో దేశానికే ఏలూరు నగరం ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ పాటుపడలన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ ఏలూరు3టౌన్ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఈడ డిఈఈ ఎన్.రామారావు, సిబ్బంది భూషణం,శ్రీకాంత్, పాండురంగారావు,ఏలూరు నగరపాలక సంస్థ మేనేజర్ సిహెచ్.వి.మూర్తి, డిఇఇ వి.తాతబ్బాయి, సాంబశివరావు, రాజేష్,శానిటరీఇన్స్పెక్టర్లు ఏడుకొండలు, స్టీఫెన్‌రాజు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

ఆకాంక్షించారు.సంక్రాంతిసందర్భంగా దేవుళ్ళఅందరి ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలుజరుగుతుందన్నారు.నూజివీడు నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో రూ,20కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ స్మరణ్ రాజు,డిఎస్పి ఎస్.ప్రసాద రావు,స్థానిక నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, గ్రామపెద్దలు,వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, రమేష్, నాగేశ్వరరావు,ఎమ్,సుబ్రహ్మణ్యం, రఘు నాథ్,హరినాథ్,గ్రామపెద్దలు,ప్రజలు,మహిళలు చిన్నారులు ,పెద్ద పెద్ద ఎత్తున పాల్గొని సంక్రాంతి సంబరాల్లో పాల్గొని సంబరాలు తిలకించి ఆనందించారు .

## సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ఆటల పోటీలను జయప్రదం చేయండి

**కుకునూరు,మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామసింగారం పాఠశాల ఆవరణలో జరిగే ఆటల పోటీల లో పాల్గొని జయప్రదంచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రరావుకోరారు. ఈసందర్భంగా వై.నాగేంద్ర రావు మాట్లాడుతూ గత వారం రోజులుగా మండల రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండల శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి వాలీబాల్ కబడ్డీ షటిల్ క్రికెట్ పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు భోగిపండుగరోజు బహుమతుల ప్రధానో త్సవం జరుగుతుందన్నారు. భోగి పండుగ రోజు మహిళలకు ముగ్గుల పోటీలు లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ లాంటి పోటీలను నిర్వహిస్తున్నామని ఈపోటీలలో మండలంలోని మహిళలు విద్యార్థులు పాల్గొని విలువైన బహుమతులను గెలుచుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## గోదాదేవి కళ్యాణానికి ఏర్పాటు పూర్తి

**– డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు**

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం భోగిపర్వదినం సందర్భంగా నిర్వహించనున్న గోదాదేవి రంగనాథుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు చెప్పారు. ఆలయం దక్షిణ వైపునున్న శ్రీనివాస ప్రాంగణంలో సుమారు పదివేల మంది తిలకించే విధంగా ప్రాంగణాన్ని తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఉదయం సంక్రాంతి సంబరాలు అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకువెళ్లి కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

# స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం





**పెనుగొండ, మేజర్ న్యూస్:** విద్యార్థిని విద్యార్థులు అందరూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే భారతదేశము అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించగలదని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి అప్పారావు జాతీయ యువజన నోత్సవాల ముగింపు సమావేశంలో అన్నారు. జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా రెండు రోజులు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి మహిళా సాధికారత విభాగం, నెహ్రూ యువ కేంద్ర పశ్చిమగోదావరి జిల్లా మరియు క్రీడా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ యువజన ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు అకాడమిక్ పోటీలు,ముగ్గులు,వక్తృత్వ పోటీలు లాంటి అనేక సంప్రదాయక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ఈ ఉత్సవాల్లో 216 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో విజేతలైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విద్యార్థిని విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్ర ,ఎన్ఎస్ఎస్ ముగింపు సమావేశంలో బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు పి వై కృపావరం, ఆఫీస్ సూపరింటెండెంట్ సంక్రాత్రి సూర్యనారాయణ, జె.వాసు దేవరావు, ఎన్.సి.సి అధికారులు జి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాపిరెడ్డి,ఎన్ఎస్ఎస్ అధికారులు టి దివాకర్, ఆర్ ఎన్ శ్రీనివాస్, పి మీరయ్య, మహిళా సాధికారత విభాగ కన్వీనర్ వి.కవితా కుమారి సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా

# భోగి మంటల్లో బిల్లులు దగ్ధం చేయండి



**ఏలూరు,మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సోమవారం భోగి రోజున భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగులబెట్టి తమ నిరసనను పెద్దఎత్తున తెలపాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చింది. ఆదివారం నాడు సిపిఎం ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించి, విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానం చేసిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపిందని ఆయన విమర్శించారు. ప్రపంచమే సిగ్గుపడే పద్ధతిలో అదానీ ఒప్పందం ఉ ందని అమెరికా వాళ్ళు అదానీపై కేసు పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం సెకీ అనబడే ఈ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోకుండా ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో 15వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపుతుందన్నారు. ఇంతకు ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి పగులగొట్టిన తెలుగుదేశం నాయకులు అదే స్మార్ట్ మీటర్లను బిగించడం సిగ్గుచేటన్నారు. తెలుగు రాష్ట్రాల్లో భోగి పండుగ అత్యంత ముఖ్యమైన పండుగ, ఈ పండుగ రోజున ఇంట్లో ఉండే పాత వస్తువులు, పనికిరాని వస్తువులు, నష్టం కల్గించే వస్తువులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేసే అనువాయితీ ప్రజల్లో ఉంది.ఈ కార్యక్రమంలో సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, పి.రామకృష్ణ, ఇతర నాయకులు గుడిపాటి నరసింహారావు, పి.ఆదిశేషు, కె.లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి

### - ఉచిత వైద్య శిబిరంలో మంత్రి పార్థసారధి,ఎంపి పుట్టా మహేష్





**నూజివీడు,మేజర్న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఆదివారం నూజివీడు ఎమ్ఆర్ అప్పారావు కాలనీలో అమెరికన్ హాస్పటల్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన ఉచితమెగావైద్య శిబిరంలో పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ కుమార్తో కలిసి రాష్ట్రమంత్రిపార్థసారథి పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన జనరల్, కంటి పరీక్ష, గుండె పరీక్ష, ఊపిరితిత్తుల, పరీక్ష, కేంద్రాలను సందర్శించి, వైద్యులు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులను పేరు పేరున మంత్రి పలకరించారు.అనంతరం రాష్ట్రమంత్రి పార్థసారధి నేత్రపరీక్ష చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు లేక ఏఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదు,అదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. శిబిరాన్ని ఏర్పాటు నూజివీడు అమెరికన్ హాస్పటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన వైద్యం అందించేం దుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయ న్నారు.వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నా రు.గత 4నెలల క్రితంవైద్యం చేసు కున్న ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, స్థానికనాయకులు, పట్టణ పెద్దలు ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఏలేటిపాడులో కోడిపందాల బరులపై ఎస్ఐ సతీష్ దాడులు



**ఇరగవరం మేజర్న్యూస్ :** సంక్రాతిని పురస్కరించుకొని మండలంలోని ఏలేటిపాడులో ఏర్పాటు చేసిన కోడిపందాల బరులుపై ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ దాడులు జరిపారు. సంక్రాతిని సంప్రదాయంగా జరుపుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఉల్లాంఘించినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏవిధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా కేసులు నమోదు చేస్తామని అన్నారు. అన్నిగ్రామాల్లో వీటిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా పట్టించుకోకుండా వ్యవహారిస్తే సాహించేదిలేదని హెచ్చరించారు. పోలీసుల విధులలు ఆటంకం కలిగించేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

### : వైసిపి నేత యడ్ల తాతాజీ



పాలకొల్లు,మేజర్న్యూస్: శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అమ్మా చారిటబుల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం వైసిపి నాయకులు యడ్ల తాతజీ ప్రారంభించారు, తొలుత క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తాతాజీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ,సమయంలో యువత కోడిపందాలు, పేకాట, గుండాట, వైపు వెళ్లకుండ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి సాయి జి కౌశిక్ జి నాయుడు ఆధ్వర్యంలో ఇటువంటి క్రీడలు నిర్వహిం చటం సంతోషం అన్నారు,ఈ క్రీడలు వల్ల మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అలాగే ,అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు, అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

## గొల్లలకోడేరు హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు



**పాలకోడేరు,మేజర్న్యూస్:** గొల్లలకోడేరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1986బి 1991 మధ్యకాలంలో ఆనాడు చదువుకున్న పూర్వ విద్యా ర్థులు 35 సంవత్స రముల తర్వాత సంక్రా ంతి పండుగను పురస్క రించుకొని ఆదివారం వారు చదువుకున్న పాఠశాలలో సందడి చేశారు. వారంతా సుమారుగా 50 సంవత్సరాలకు దగ్గర పడినవారు అయితేనే అందరూ తాము చదువుకున్న పాఠశాలలో మళ్లీ ఆనాటి మిత్రులతో కలవాలని నిశ్చయించుకున్నారు .35 సంవత్సరాల తర్వాత వారంతా ఒకే వేదిక మీదకు వచ్చి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉద్యోగాల్లో, కాంట్రాక్టర్లుగా, మరి ఏదో పనుల మీద ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఆనాటి మిత్రులను కలుసుకునేందుకు వచ్చిన వారంతా ఎవరికి వారు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో ఒకరికొకరు పేర్లతో పరిచయం చేసుకుని తెగ సంబరపడ్డారు ఆనాడు చదువుకున్న పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్నేహితులతో జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చిన్నపిల్లల అయిపోయారు. వయసును మరిచిపోయి మరి ఆటపాటలతో చిందులేసారు. ఈసందర్భంగా ఆనాటి గురువులైన హెడ్మాస్టర్ దయానంద రాజు, డ్రిల్ మాస్టర్ సూర్యనారాయణ రాజు, లెక్కల మాస్టర్ బాపిరాజు, సోషల్ మాస్టర్ సొంటి నాగేశ్వరరావు, హిందీ టీచర్ రామలక్ష్మి, తెలుగు టీచర్ అన్నపూర్ణ, క్రాఫ్ట్ టీచర్ బ్రహ్మానందం తదితరులను ఘనంగా సత్కరించి గురువుల ఆశీర్వాదాలు పొందారు. అనంతరం గురువులతో కలిసి అందరూ ఒకే వేదికపై ముచ్చట్లు చెప్పుకుంటూ భోజనాలు చేశారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం





## – ఎంపీ పుట్టా మహేష్,ఎంఎల్ఏ బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ఇండస్ట్రియల్ ఏరియాలో పిఎంఇజిపి పథకం ద్వారా నూతనంగా ప్రారంభించిన అభి ఇంటీరియల్స్ మాడ్యులర్ కిచెన్ కప్ బోర్డ్ పరిశ్రమను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఆధునిక యంత్ర పరికరాల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీ సూచించారు. ఎంఎల్ఏ బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ సాధారణ కార్పెంటర్ సోదరులు ప్రభుత్వ సహాయాన్ని అందుకొని పరిశ్రమను స్థాపించడం అభినందనీయమన్నారు.

పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని ఎంఎల్ఏ తెలిపారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్థుల సంక్షేమసంఘం అధ్యక్షుడు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) మాట్లాడుతూ సాంప్రదాయ హస్తకళా కారులు ఆధునిక టెక్నాలజీ ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహంతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగ వెచ్చని ఈపరిశ్రమస్థాపన ద్వారా కార్పెంటర్ వృత్తి కుటుంబం నిరూపించారన్నారు.

# కూటమి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి





**ఇరగవరం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని రేలంగిలోఉపాధిహామి పథకం పథకం ద్వారా ఏర్పాటుచేసిన మినిగోకులం పశువులు షెడ్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామి పథకం కూలీలకు, రైతులకు వరం అన్నారు. ఈ పనులు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు కార్యక్రమంలో టీ డి పి నాయకులు గోపీశెట్టి శ్రీరామకృష్ణ, చుక్కా సాయిబాబా, కామన రాంబాబు, కామన ఏడుకొండలు, గూడూరి నాగరాజు, పసుపులేటి సత్యనారాయణ (అబ్బులు )మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్, పశువైద్యాధికారి ప్రసాద్, ఈ.సి జక్కంశెట్టి రాజేష్, టెక్నీకల్ అసిస్టెంట్ గుత్తుల ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితర్లు పాల్గొన్నారు.

# మానవతకు సహకారం అందించాలి



భీమడోలు,మేజర్న్యూస్ : స్వచ్ఛంద సేవా సంస్థ భీమడోలు మానవత శాఖ చేపడుతున్న సేవా, సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని, తగు ప్రోత్సాహాన్ని అందజేయాలని శాఖ చైర్మన్ గుళ్ళ నూకరాజు, కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ కోరారు. ఆదివారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక మహిళకు రూ. 5వేల రూపాయల నగదు సహాయం, నిత్యావసర వస్తువులతో పాటు, భీమడోలు కు చెందిన సాయిరాం క్లాత్ స్టోర్స్ సౌజన్యంతో బాధితురాలైన మహిళ కుటుంబానికి దుస్తులు అందజేశారు. మల్కీ మహమ్మద్ పురంలో నిర్వహించిన వేరొక కార్యక్రమంలో సంస్థ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వట్టి సుగుణాకర్ మానవత శాఖ ద్వారా చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 150 మంది వయోవృద్ధులకు దుప్పట్ల ను పంపిణీ చేశారు. దీనికి అదనంగా ఆయన తండ్రి వీర వెంకట సత్యనారాయణ జయంతి పురస్కరించుకొని, ఆయన సంస్కరణార్థం వృద్ధులకు తుండ్లు, మంకీ క్యాపులు,స్కార్ఫ్లను సంస్థ జిల్లా ప్రతినిధులు అప్పక రాంబాబు,టి.వి. ఉమామహేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ శాఖకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# డా. బాలచందర్‌కు తెలుగు కీర్తి పురస్కారం



**పెనుగొండ, మేజర్ న్యూస్:** ప్రముఖ కవి,రచయిత డా. బాల చందర్‌ను తెలుగు కీర్తి పురస్కారం వరించి ంది. అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సిఈ ఓ ప్రపంచ తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఈ నెల 21వ తేదీన విజయవాడ శ్రీ కౌతపూర్ణానంద్ వికాస్ కళావేదికపై ఈఅవార్డు అందుకోనున్నట్లు ఈమేరకు తనకు ఆహ్వానం అందినట్లు బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా పలువురు బాలచందర్‌కు అభినందనలు తెలియజేశారు.

# జనసేనలో చేరిన యువ న్యాయవాది శ్రీధర్



**నరసాపురం,మేజర్న్యూస్ :** దళిత నాయకులు, ప్రముఖ న్యాయవాది సోడదాసి శ్రీధర్ ఆదివారం జనసేన పార్టీలో చేరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ నియోజవర్గ నాయకులుగా ఆయన కొనసాగుతున్నారు. పట్టణంలోని చిన మామిడిపల్లి జవదవలవారిపేటలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి సోడదాశి శ్రీధర్ తో పాటు మరికొంతమంది జనసేనలో చేరారు.వీరందరికీ బొమ్మిడి నాయకర్ పార్టీ కండువాలు వేసి జనసేనలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జనసేనలోకి చేరినట్లు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి జనసేనలో సమ్మచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. దీంతోపాటు స్థానికంగా నెలకొన్న కొన్ని ప్రజా సమస్యలను నాయకర్ దృష్టికి తీసుకువెళ్లారు.శ్రీధర్ చెప్పిన సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరిస్తామని నాయకర్ ఆత్మీయ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందెల రవీంద్ర, గుబ్బల మారాజు, కొల్ల బతుల వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల నరసింహారావు, నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ యల్లాప్రగడను వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలి

## – శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జీవితాన్ని నేటి వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అధ్యక్షతన నవయుగ ధన్వంతరి డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయులు అందులో తెలుగు వారైన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు ప్రపంచ మానవాళి ఆరోగ్యం అందించడానికి తన జీవితమంతా దివ్యౌషధ అన్వేషణ కు వెచ్చించిన మహనీయులని అన్నారు. డాక్టర్ యల్లాప్రగఢ జీవితాన్ని నేటి వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో ఒక డిపార్ట్మెంట్ కు డాక్టర్ యల్లాప్రగడ పేరు పెట్టుటకు నిర్ణయం తీసుకున్నారు. ఏరియా హాస్పిటల్ డాక్టర్ రమ్యశృతి గౌరవ అతిథిగా పాల్గొని డాక్టర్ యల్లాప్రగఢ సేవలను కొనియాడారు.




తొలుత ప్రాంగణంలో ఉన్న యల్లాప్రగడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పాతూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణ, కాళ్ళ గోపీకృష్ణ, అసోసియేషన్ సీనియర్ సభ్యులు ఎల్ఎస్వీ నాగేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్కే పరమేశ్వరులు, జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాన్,జిల్లా కోశాధికారి ఎమ్ జితేంద్ర, రాజశేఖర్, గోపాలకృష్ణ, వెంకటాచారి, జన విజ్ఞాన వేదిక సభ్యులు వీరాస్వామి పాల్గొన్నారు.

# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా





**– సూరేపల్లిలో మినీ గోకులం షెడ్ ప్రారంభించిన మంత్రి పార్థసారథి**

**మునునూరు,మేజర్ న్యూస్:** పాడి రైతులకు ఎంతో అవసరమయ్యే గోకులాలను గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 268 నిర్మిస్తే కూటమి ప్రభుత్వం కేవలం 6 నెలల కాలంలోనే 12,500 నిర్మించిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం నూజివీడు నియోజకవర్గం మునునూరు మండలం సురేపల్లి గ్రామంలో నిర్మించిన గోకులంను రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపదను రక్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ 90 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ పథకంలో రైతులు 10శాతం ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90శాతం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పార్థసారథి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు,అధికారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు గీతాంజలి కళాశాలలోనూ, పాతూరు గ్రామంలో జనసేన, కూటమి పక్ష నాయకుల పర్యవేక్షణలో సంక్రాంతి సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాతూరులో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు పత్స మట్ల ధర్మరాజు తోపాటు టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రదర్శించిన గంగిరెడ్ల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి

–గీతాంజలి కళాశాలలో – గీతాంజలి కళాశాలలో ఆదివారం విద్యార్థుల నిర్వహించిన సంక్రాంతి సంబరాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ రీతిలో దుస్తులను ధరించి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి మన్నలను పొందాయి. భోగి మంటలు చుట్టూ ప్రదర్శించిన నృత్యరూపకాలు పలువురుని ఆకట్టుకున్నాయి ఏర్పాటు చేసిన బొమ్మలు కొలువు చిన్నారులను మహిళలను ఆలరింప చేశాయి. వివిధ సందేశాలతో కూడిన సంక్రాంతి ముగ్గులు విద్యార్థులలో నిబిడీకృతమైన ప్రతిభను కనపరిచాయి. కరస్పాండెంట్ ఎం. గౌతమ్ కుమార్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉదయ్ ముగ్గులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ తగురీతిలో సత్కరించారు.

# అభివృద్ధి అంటే కేవలం శిలాఫలకాలే కాదు : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటే కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకూడదనే ఉన్నత ఆశయంతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. అందుకే గతానికి భిన్నంగా అభివృద్ధిని ఆచరణలో చేసిచూపిన తర్వాతే ఆయా ప్రాంతాల్లో శిలాఫలకాలను ఆవిష్కరించే వినూత్న ఆలోచనలతో ముందుకెళుతున్నానని స్పష్టం చేశారు. స్థానిక 40వ డివిజన్ కరణంవారి వీధిలో కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ 21లక్షల 90వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో గతంలో అభివృద్ధి కంటే శిలాఫలకాలే ఎక్కువ అన్నట్లు పరిస్థితి ఉండేదని, దానికి తాను పూర్తి వ్యతిరేకినని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నగరాభివృద్ధికి ఫస్ట్ ఫేజ్‌లో కేటాయించిన కోటి 25లక్షల రూపాయల కార్పొరేషన్ బడ్జెట్‌ను దశలవారీగా పెంచుకుంటూ వెళ్తున్నామన్నారు. ఇదేక్రమంలో 3కోట్ల రూపాయల వరకు ప్రస్తుత ప్రతిపాదనలు ఉండగా అనంతరం 2కోట్ల రూపాయల వరకూ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఇది తమ ముందుచూపునకు నిదర్శనమని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే చంటి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులు గుండాల దుర్గారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బౌరోతు బాలాజీ,40వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బోరా ప్రసాద్, స్థానిక నాయకులు శేషపల్లి సోమేశ్వరరావు,ఆకుల రంగారావు, పిన్నింటి మహేష్, లాయర్ ప్రసాద్, జాగాని వెంకటేశ్వరరావు, కరణం బుజ్జి, దూలం గోపి, కేత నాగేశ్వరరావు, అగ్గాల నూకరాజు, జనసేన నాయకులు సరిది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి : ప్రభుత్వ విప్ నాయకర్



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కాళీపట్నం గ్రామంలో 20 లక్షలు, ముత్యాల పల్లిలో 40 లక్షలు,పేరుపలే సౌత్‌లో 20 లక్షలు,కేపీ పాలెం గ్రామంలో 20 లక్షలు నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్లను ఆయన ప్రారంభించారు. పల్లే పండగ నిధులతో ఈ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అన్ని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినట్లు,మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందున్నట్లు ఆయన తెలిపారు. మొగల్తూరు, నరసాపురం మండలంలో అన్ని రోడ్లను పూర్తిచేశామని, అక్కడక్కడ ఉన్న మిగిలిన రోడ్లు కూడా త్వరలోనే అందుబాటులోకి తెస్తామని, అయితే కొన్ని గ్రామాలలో ఇబ్బందులు ఉండటం వాస్తవమని వాటికి గ్రామ ప్రజలు సహకరించ వలసినదిగా కోరారు.

### తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన 'దేశం' నేత నాయుడు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో చేసుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రపంచంలోని అనేక దేశాల నుండి తెలుగువారు స్వగ్రామాలకు వస్తారని, భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజులు కుటుంబ సమేతంగా జరుపుకుంటారన్నారు. ఎంతో వ్యయ,ప్రయాసలతో స్వగ్రామాలకు వస్తారని కోడిపందాలు, పేకాట, గుండట తదితర చెడు వ్యసనాల వైపు యువతను ఆకర్షించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. చెడు వ్యసనాలు వైపు వెళ్లకుండా పండుగను ఆనందంగా, సాం ప్రదాయంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## 14న చాటపర్రులో ముగ్గుల,ఆటల పోటీలు

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి సంక్రాంతి సందర్భంగా ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామం గీత కాలనీలో సంక్రాంతి సంబరాలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలకు, బాల బాలికల కు ముగ్గుల పోటీలు ,ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు రూరల్ మండల కార్యదర్శి పొట్టేలు పెంటయ్య తెలిపారు. సంక్రాంతి పండుగ పర్వదినాలలో గ్రామీణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనంద ఉత్సవాలతో గడుపుకునే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సమైక్య ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నాయి. మహిళలు, బాల బాలికలు పోటీలలో పాల్గొన వలసిందిగా వెంకటేశ్వరరావు, పెంటయ్య విజ్ఞప్తి చేశారు.

# సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపు సంక్రాంతి





**– ఎంపీ పుట్టా మహేష్,జడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపైన సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు నింపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు. ఏలూరు నగర శివారు సీతాపురం కాలనీలో ఆదివారం జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదినం అద్దం పట్టేలా మహిళలు వేసిన రంగవల్లులను పరిశీలించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సీతాపురం కాలనీలో ఉద్యానవనం, కమ్యూనిటీ హాలు, బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు తన ఎంపీ ల్యాండ్స్ నుంచి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకో వాలని సూచించారు. అనంతరం కాలనీవాసులు ఎంపీ మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలకు శాలువాలు కప్పి సన్మానించారు.

## 4 నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి మహోత్సవాలు

**– పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని**



**పెదవేగి, మేజర్న్యూస్ :** భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల విశ్వాసాలు గైకొన్న గాలాయ గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి మహోత్సవాల 2025 గోడ పత్రికను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రతిఏటా శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయ మని, కూటమి ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మద్దాల దయానంద రాజు , జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, పెద్దిశెట్టి రాఘవులు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, బూత్ కన్వీనర్ శ్రీకాకొల్లు నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలు అజరామరం, స్ఫూర్తిదాయకం



**నూజివీడు,మేజర్న్యూస్ :** స్వామి వివేకానందుని జయంతి వేడుకలు బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో ఆదివారం నూజివీడులో ఘనంగా జరిగాయి. స్థానిక బాపునగర్ లోని రామకృష్ణ సేవా సమితి ఆవరణలో గల స్వామి వివేకానందుని విగ్రహానికి నాగరాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బోను అప్పారావు మాట్లాడుతూ వివేకానందుని భోదనలు భవితరాలకు స్ఫూర్తిదాయకమని ఆయన ప్రవచనాలు అజరామరమని కొనియాడారు. సమితి ప్రతినిధి భాస్కర్ జీ మాట్లాడుతూ వివేకానందుని బోధనలోని దేశభక్తి, మానవతవిలువలను వివరించారు. పార్టీ శ్రేణులు వివేకానందుని విగ్రహానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించించిఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎం. రాజ శేఖర్ , మాటూరి ప్రసాద్ , మాగంటి వాసు మాస్టారు, కంచర్ల కృష్ణ,రెడ్డి మురళీమోహనరావు,రాయపాటి విజయ లీలా జ్యోతి, దద్దనాల రవికిషోర్ ,అంబటి మల్లేశ్వరరావు ,సి. హెచ్. సంజయ్, అచ్యుతరామయ్య ,రాజేంద్రప్రసాద్ ,దోసపాటి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ కళాశాలలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**పాలకొల్లు, మేజర్న్యూస్:** చాంబర్స్ విద్యాసంస్థలలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నీ అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళాశాల చైర్మన్ కె.వి నరసింహారావు ,కళాశాల కార్యదర్శి కె.వి సీతారామరాజు , కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ ఏబిఎస్ మూర్తి, నందుల సీతారామారావు ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వర రావు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. వోల్గా ,భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. కోలాటం నృత్యాలు, గంగిరెద్దుల ఆటలు, గరగల నృత్యాలు హరిదాసులు పిట్టలదొరతో సంక్రాంతి సంబరాలు చాలా ఆహ్లాదకరంగా జరిగినాయి. ఈ సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని విద్యార్థినిలకు మెహేంది,రంగవల్లుల పోటీలు నిర్వహించడం, ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందించారు

ఈ సంబరాలలో విద్యార్థిని విద్యార్థులు రకరకాల వంటకాలతో,పిండి వంటలతో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులుచే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు,

## స్వామి వివేకానందని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్. యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ 'ఉక్కు కండలు. ఇనుప నరాలు. వజ్ర సంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తి అని ప్రబోధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భారత యువత ఈయనను ఆదర్శంగా తీసుకుని భారత దేశ అభివృద్ధికి పాటుపడాలి." యువతరం శివమెత్తితే. నవతరం గళమెత్తితే. లోకమే మారి పోదా. చీకటే మాసి పొదా అనే నానుడి మన వివేకానందుడికి వర్తిస్తాయని చెప్పారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పెన్స్ పంపిణీ చేయడమైనది.

## మాజీ సర్పంచ్ మంచెం గోపాలకృష్ణ సేవలు చిరస్మరణీయం



**భీమడోలు,మేజర్న్యూస్ :** భీమడోలు గ్రామపంచాయతీ సర్పంచ గా 27 సంవత్సరాల పాటు ఏకధాటిగా సేవలు అందించిన మంచెం గోపాలకృష్ణ అభినందనీయులని, పాలకులకు ఆదర్శ ప్రాయులని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఆయన అభిమానులు, సహచరులు ఆయన విగ్రహాన్ని భీమడోలు గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. విగ్రహం ఏర్పాటు చేసి రెండవ సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో ఆయన సంస్మరణార్థం ఆదివారం విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, అభిమానులు నిర్వహించారు. దీనిలోభాగంగా గ్రామపంచా యతీలో పనిచేసే సిబ్బందికి, కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మంచెం రవీంద్ర గణేష్, డాక్టర్ వి .మురళీకృష్ణ, ఇ. సుబ్బారావు , మంచెం నాగు పాల్గొన్నారు.

## నరసింహారావుపాలెంలో టీడీపీ సభ్యత్వానికి 200 మంది రాజీనామా



**చాట్రాయి,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లా చాట్రాయి మండలం నరసింహారావుపాలెంలో తెలుగు దేశం పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. మంత్రి కొలుసు పార్థసారధి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలంలో అనూ హ్యంగాఈసంఘటన జరిగింది. గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులకే పెద్దపీట వేస్తున్నా రంటూ గ్రామ అధ్యక్షులు అందే కృష్ణ నేతృత్వంలో 200 మంది కార్యకర్తలు టీడీపీకి రాజీనామా చేశారు.

పార్టీ అధికారంలో లేకపోయినా గ్రామస్థాయిలో సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీని బ్రతికించామని, అంటూగ్రామ పార్టీ ప్రెసిడెంట్ అందే కృష్ణ పార్టీ సభ్యత్వా నికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన వీడియో పార్టీలో కలకలం రేపింది. పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి రుణాలు, ఇళ్లు ఇస్తున్నారని ఆవేదనతో ముకుమ్మడిగారాజీనామా చేస్తున్నామని ప్రకటించారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు





**– మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రయాణీకుల భద్రత,సుఖ ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నుండి హైదరాబాద్‌కు 3 సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ లను ఆదివారం పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్‌తో కలిసి స్థానిక ఆర్టీసీ బస్సు స్టాండ్‌లో సూపర్ లగ్జరీ బస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నద న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూజివీడు నుండి 8 కొత్త బస్ సర్వీసులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు9 బెంగుళూరు రెండు బస్సులు నూజివీడు నుండి విజయవాడ నాన్ స్టాఫ్ ఒకబస్, ఆగిరిపల్లి నుండి హైదరాబాద్‌కి ఒక బస్,నూజివీడు నుండి రమణక్క పేటకు ఒకబస్‌ను ప్రజల సౌకర్యార్థం ప్రారంభించమన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజల అవసరాలకు ప్రజల అర్జీమేరకు మరిన్ని కొత్తబస్‌లు ప్రారంభించడానికి సిద్ధంగాఉన్నామన్నారు. అనంతరం పట్టణం లోని ఎం.ఆర్.అప్పారావు కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్‌తో కలిసి మంత్రి పార్థసారథి ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** కోడి పందాలు పేకాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టి.నర్సాపురం ఎస్సై జయబాబు హెచ్చరించారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సంవత్సరం సంక్రాంతికి 60కి పైగా బైండోవర్ కేసులు పెట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కోడిపందాలు, జూదాలు నిర్వహించే వారిని స్టేషన్‌కు పిలిచి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కోడిపందాల నిషేధ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా కోడిపందాలు నిర్వహించే తోటలను పరిశీలించి యజమానులకు హెచ్చరిక చేసినట్లు తెలిపారు. కోడిపందాల బరులను ధ్వంసం చేస్తున్నట్లు ఎస్సై జయబాబు వివరించారు. సంక్రాంతి సమయంలో సాంప్రదా యమైన క్రీడలు ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్ ఐ పిలుపునిచ్చారు.

## వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయికం : నిట్‌లో జయంతి వేడుకలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయికమైనవని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కె.హిమబిందు సూచించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానంద అని ప్రశంసించారు. దేశ ఔనత్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానందుని బోధనలు, సిద్దాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. పేదవాని సేవే భగవంతుని సేవ అని చాటి చెప్పిన యుగకర్త వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వేముల దీవిలో అఖండ అన్న సమారాధన : రమేష్ నాయుడు



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** భోగి పండుగను పురస్కరించుకొని మండలంలోని వేములదీ వి పంచాయతీ కాపుల కొడపలో వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అఖండ అన్న సమారాధన సోమవారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు, అన్న సమారాధన నిర్వాహకులు ఉంగరాల రమేష్ నాయుడు తెలిపారు. రమేష్ నాయుడు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్న ఆయన తెలిపారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి సుమారు 5వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందిఅన్న సమారాధనలో పాల్గొనవలసిందిగా రమేష్ నాయుడు కోరారు. ఉంగరాల వెంకటేశ్వరరావు, చిన సత్యనారాయణ, ఏడుకొండలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతాదని తెలిపారు.

## వివేకానందుని జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం



**పెదవేగి,మేజర్ న్యూస్:** వివేకానం దుని జీవితం తరతరాలకు స్ఫూర్తిదా యకంగా నిలుస్తుందని విశ్వహిందూ పరిషత్ నాయకుడు రామనపూడి శివ అన్నారు. వివేకానందుని జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగి మండలం విజయరాయిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామనపూడి శివ మాట్లాడుతూ వివేకానందుడు జీవితం ఒక గొప్ప గ్రందమన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే జీవితం ఉజ్వలంగా ఉంటుందని, ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు వేదాంతం విష్ణుప్రసాద్ ,నర్రా రాంబాబు, అమరవాణి, పీబీ,శ్రీనివాస్, టీడీపీ నాయకులు రావిపాటి పిచ్చియ్యచౌదరి, మంచినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు చురుగ్గా ఏర్పాట్లు : మాజీ ఎమ్మెల్యే జానకిరామ్



**నర్సాపురం, మేజర్ న్యూస్:** శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 18 వరకు జాతీయస్థాయి మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ తెలిపారు. 39 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు, సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పంజాబ్, ఒరిస్సా,, తెలంగాణ, జమ్మూ కాశ్మీర్, తదితర రాష్ట్రాల నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పోటీల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నట్లు సోమవారం సాయంత్రానికి పూర్తి అవుతాయని జానకి రామ్ తెలిపారు.

# కొల్లేరు ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెళ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకుడు శాసన మండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ మీతో కలిసి 2009లో ఎమ్మెల్యేగా పనిచేశాను, అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో ఏ పదవి ఇచ్చినా దానికి పూర్తి న్యాయం చేశాను, అలాగే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో జాయిన్ అయినందుకు నేను మీ అందరికీ రుణపడి ఉంటానన్నారు. పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం నిరంతరం నాయకులు కార్యకర్తలతో నేను ఒక కార్యకర్తగా పనిచేసి వచ్చే ఎలక్షన్లో జనసేన గెలుపు కోసం నా వంతు కృషి చేస్తానని మీకు హామీ ఇచ్చినారు. అలాగే ఈనెల 16న ఏలూరు జిల్లాలో జరిగే సమావేశంలో కైకలూరు నియోజకవర్గ శివారు గ్రామాల వరకు రైతులకు సాగునీరు,తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని. అలాగే నాలుగు నియోజకవర్గాల పరిధిలో గల కొల్లేరు గ్రామాలలో కొట్టి వేస్తున్న చేపల చెరువులపై పూర్తి అవగాహన లేకుండా కొందరు అధికారుల వల్ల కొల్లేరు ప్రజలు భయబాంతులకు గురవుతున్నారని, కొల్లేరు ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.